వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 28 నవంబర్ 2022

## వైసీపీ వారిపై హత్యా నేరం కేసు నమోదు చేయాలి

### తెదేపా పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప వైద్య విభాగం, నవంబరు 27, ప్రభాతవార్త:

ఎన్నికలకు సంవత్సరం ఉందని, రాష్ట్రంలో ఉన్న టీడీపీ నాయకులను భయపెట్టి బెదిరిస్తూ సీఎం జగన్ తన అనుచర గణంతో హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని తెదేపా పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెదేపా నాయకులు సోషల్ మీడియాలో పోస్టు చేస్తే 307 కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారన్నారు. అదే వైసీపీ నాయకులు ఏం చేసినా అడిగే వారు లేరని వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రం ప్రభుత్వం ఇంటలిజెన్సీ బ్యూరో కలగజేసుకొని వారిపై హత్యా నేరం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 27ప్రభాతవార్త:

గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుగుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లా బి.కోడూరు మండలంలోని తువ్వపల్లె గ్రామంలోని సగిలేరు కాలువకు సమీపంలో కొంతమంది వ్యక్తులు ఈనెల 25వ తేదీన అర్ధరాత్రి సమయంలో జెసిబితో తవ్వకాలు జరుపుతుండగా అటుగా వెళ్తున్న వారు గమనించి విఆర్వోకు సమాచారం ఇచ్చారన్నారు. విఆర్వో శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్లూరు ఇన్‌ఛార్జ్ ఎస్ఐ చిరంజీవి తమ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి సంఘటన స్థలంలతో ఉన్న జెసిబి అదుపులోకి తీసుకొని ఈ మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు. ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో మాధవరాయుని పల్లె క్రాస్‌రోడ్డులో ఈ ఘటనకు సంబంధించి 5 మందిని నిందితులను అదుపులోకి తీసుకొని, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ గుప్త నిధుల తవ్వకాల్లో మొత్తం పది మంది నిందితులు ఉన్నారని, మరో 5 మందిని త్వరలోనే త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

### అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచన

### విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సభాస్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి, అధికారులు

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మదనపల్లె పర్యటనను అధికారులంతా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 30న సిఎం రాక సందర్భంగా రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ శాఖామంత్రి నారాయణస్వామి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలసిల రఘురాం, లోకసభ ప్యానల్ స్పీకర్, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ప్రభుత్వ విఫ్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, ద్వారకనాథ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మేడ మల్లికార్జునరెడ్డిలతో కలసి జిల్లా అధికారులతో జిల్లా కలెకటర్ గిరీష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పాటు అయిన తరువాత మొట్టమొదటసారిగా జిల్లాకు సిఎం జగనన్న విద్యాదీవెన నాలుగో విడత పథకం ప్రారంభించేందుకు రానున్న సందర్భంలో ఘనంగా వేధిక ఏర్పాటు చేశామని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని హాజరయ్యే విద్యార్థులకు, వారి తల్లులకు, ఇతరులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా అమలు చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని రాష్ట్రంలో నవరత్న పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తొలిసారిగా జిల్లాకు వస్తున్నారని మన జిల్లాకు సిఎం వరాలు ప్రకటించవచ్చునని వాటితో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాయచోటి ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తరువాత తొలి సారిగా జిల్లాకు సిఎం వస్తున్నారని దీంతో అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గిరీషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేశామన్నారు. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. హెలిప్యాడ్, రోడ్‌షో, ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్న వేధిక వద్ద పటిష్టబందోబస్తు, బద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక వాహనాలు, విద్యుత్ సరఫరా, సేఫ్‌రూమ్, పరిశుభ్రత తదితర అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ సిఎం కార్యక్రమానికి రోడ్‌షో, సభకు పటిష్టమైన పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తీమమ్ అన్సారియా, ఆర్డీఓ మురళి, రంగస్వామి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా 30న ట్రాఫిక్ మళ్లింపు

### ఉదయం నుంచి భారీ వాహనాలకు మదనపల్లె పట్టణంలోకి అనుమతిలేదు

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

మదనపల్లెక్రైం, నవంబర్ 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 30న మదనపల్లెకు రానుండంతో ఆ రోజు బయట నుంచే వాహనాలకు అనుమతి లేదని జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఆదివారం మదనపల్లె రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 30వ తేది ఉదయం నుంచి వచ్చే వాహనాలను దారిమళ్లించనున్నామన్నారు. భారీ వాహనాలకోసం చిప్పిలి, మొలకలచెరువు, గుర్రంకొండల వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. 30వ తేది ఉదయం 5గంటల నుంచి సాయంత్రం వరకూ వాహనాలను పట్టణంలోకి రాకుడదన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే వాహనాలను మాత్రమే అనుమతి ఇవ్వటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే వాహనాలకు జిఆర్‌టి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలలో పార్కింగ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. బస్సుల్లో వచ్చేవారు మాత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పార్కింగ్ చేయాలన్నారు. పుంగనూరు, పీలేరు వైపుల నుంచి వచ్చే కార్యకర్తలు గోల్లపల్లి క్రాస్ వద్ద దిగి కాలి నడకన సభప్రాంగణంకు చేరుకోవాలన్నారు. రాయచోటి, తంబళ్లపల్లిల నుంచి వచ్చే కార్యకర్తలు రామిరెడ్డి లేఔట్‌లో దిగాల్సి వుందన్నారు. అనంతరం ఆ వాహనాలను అమ్మచెరువుమిట్ట, టికెన్ లేఔట్‌లలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎఎస్పి రాజ్‌కమల్, ఇన్‌చార్జ్ డిఎస్పి శ్రీనివాసరాజు, సిఐలు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి

**బెంగళూరునుంచి వెళ్లే వాహనాలు....**

కడప, రాయచోటిల నుంచి బెంగళూరుకు వేళ్లే భారీ వాహనాలు, సాధరణ వాహనాలు కలకడ, పీలేరు. పలమనేరు మీదుగా బెంగళూరుకు వెళ్లాలన్నారు. కడప, రాయచోటి నుంచి మదనపల్లెకు వచ్చే భారీ వాహనాలు గుర్రంకొండ వద్ద పార్కింగ్ చేయాలన్నారు, సాధరణ వాహనాలు మాత్రం అంగళ్లు, సిటియం మీదుగా మదనపల్లెకు చేరుకోవాలన్నారు.

**తిరుపతి వైపుకు వెళ్ల వాహనాలు.....**

కదిరి నుంచి తిరుపతి, చిత్తూరు వైపు వేళ్లే భారీ వాహనాలు ఉదయం నుంచి సాయంత్ర వరకూ మొలకలచెరువు వద్ద పార్కింగ్ చేయాలన్నారు. సాధరణ వాహనాలు మాత్రం అంగళ్లు, సిటియం, పీలేరు మీదుగా తిరుపతి, చిత్తూరులకు వెళ్లవచ్చాన్నారు. మదనపల్లెకు వచ్చే వాహనాలు కూడా అంగళ్లు, సిటియం మీదుగా మదనపల్లెకు చేరుకోవచ్చున్నారు.

# సన్న బియ్యం...నున్నగా మోసం

### - ఆకర్షనీయమైన ప్యాక్‌లతో వినియోగదారులకు వల

### - కల్తీ చేసిన బియ్యం అధిక ధరలకు అమ్మకాలు

పీలేరు, నవంబర్ 27 ప్రభాతవార్త :

మెరిసేవన్నీ బంగారం కావు...అలాగే రంగుల ఆకర్షనీయమైన సంచుల్లో ఉన్న బియ్యం నాణ్యమైనవి కాదు. వినియోగదారుల ఆసరాను, అమాయకత్వాన్ని పసిగట్టి కొందరు బియ్యం మండీల వ్యాపారస్తుల సన్నబియ్యం అంటూ నున్నగా చేస్తున్నారు. రంగు రంగులగా ఆకట్టుకునే బ్యాగుల్లో నాసిరకం బియ్యాన్ని నింపి విక్రయిస్తున్నారు. పీలేరు పట్టణంలో కొందరు బియ్యం వ్యాపారుల మాయాజాలానికి ఇదో నిదర్శనం. దూర ప్రాంతాల నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలంటే ఒక వైపు అధిక ధర, మరోవైపు రవాణా చార్జీలు ఎక్కువ అవుతోందని భావించిన అక్రమార్కులు, రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని పాలిష్ చేసి పలు ప్రాంతాల్లో, ఏదైనా బిల్డింగ్‌లో రూములను అద్దెకు తీసుకొని సంచుల్లో మిక్సింగ్ చేస్తూ కుట్టివేస్తున్నారు. వివిధ కంపెనీల పేరిట ముద్రతో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. అవి కూడా తూకాలు 25కేజీల ప్యాకట్ ధర తీసుకొంటూ అందులో 24కేజీల బియ్యం విక్రయిస్తున్నారు. ఇటీవల 26కిలోలు ప్యాకెట్లు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులు, డిటిలు, ఇందుకు సంబంధించిన ట్యాక్స్ అధికా రులు ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు జోరందు కొన్నాయి. పీలేరులోని పలు బియ్యపు దుకాణాలు ఉన్నాయి. వీటిలో ఎప్పుడైనా అధికారులు దాడులు చేస్తే మామూళ్లు ఇస్తూ వారి నోరు మూయిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి బియ్యపు వ్యాపారులు స్తానిక ఆర్టీసి బస్టాండు వద్ద, మెయిన్‌రోడ్డు, పాత బస్టాండుల్లో అధికంగా ఉన్నాయి. బియ్యపు వ్యాపారులు నెంబర్ వన్ క్వాలిటీ బియ్యం పేరుతో ప్రజలను మోసపుచ్చుతున్నారు. వేలాది రుపాయలు వెచ్చించి కొన్న ఫలితం లేకుండా పోతుండడంతో విక్రయదారులు నష్టపోతున్నారు. నంబవర్‌వన్ క్వాలిటీ పేరుతో నకిలీ బియ్యాన్ని ప్రజలకు అంటగడుతూ వ్యాపారులూ, డీలర్లు ఏజెంట్లు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. అధికంగా బ్రాండ్లు బుల్లెట్ కంపెనీ, తాజ్‌మహాల్, బెల్‌గుర్తు, హెచ్‌ఎంటిలు, గోపాల్, గోపిక, నంద్యాల బియ్యం, ఆఫిల్, గోవర్ధన్, హంస వీటిల్లో జిలకర మసూర వంటి రకాలు అధికంగా విక్రయిస్తుంటారు. అయితే కంపెన్లీ బ్రాండ్‌డ్‌ను కొందరు వ్యాపారులు వాడుకొని అదే పోలికతో కూడిన బస్తాలను తయారు చేయించి అందులో నాసిరకం బియ్యం నింపి ప్రజలను మోసపుచ్చుతున్నారు.

**బ్రాండెడ్ బస్తాల్లో నాసిరకం మిక్సింగ్ :**

పట్టణంలో నాణ్యమైన ఖాళీ సంచులను ఒకొక్కటి రూ.15 నుంచి 20లుచొప్పున కొనుగోలు చేసి వాటిపై బ్రాండెడ్ కంపెనీల పేర్లు ముద్రిసున్నారు. ఇలాంటి బస్తాల్లో నాసిరకం బియ్యం నింపి 24కేజీల బస్తా రూ.1000 నుంచి 1350ల వరకు అమ్మకాలు జరుపుతున్నారు. కంపెనీ పేర్లు ముద్రించి ఉండడం చేత బియ్యాన్ని పరిశీలించకుండానే వినియోగదారులు కొనుగోలు చేసి దారుణంగా మోసపోతున్నారు. కొన్ని చోట్ల ఏకంగా రైస్‌మిల్లుల నుంచి ఈ తరహ మోసం జరుగుతోందన్న సమాచారం. రేషన్ బియ్యాన్ని చౌకదుకాణడీలర్ల వద్ద తక్కువగా కొనుగోలు చేసుకొని రీసైక్లింగ్ చేస్తున్నారు. ఇలా సన్నగైన బియ్యాన్ని బ్రాండెడ్ బస్తాల్లో కలిసి విక్రయిస్తున్నారు. ఇలాంటి సన్నబియ్యాన్ని మిక్సింగ్ చేస్తూ పట్టణంలో అధికంగా అమ్ముతున్న బియ్యం వ్యాపారులపై దాడులు నిర్వహిస్తే వారిని కూర్చోపెట్టి మామూళ్ళు ఇచ్చి అధికారులకు నాలుగు మాయమాటలు చెప్పి పంపిచేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎందుకంటే బియ్యంవ్యాపారులపై రెవెన్యూ అధికారులు పలు సార్లు దాడులు నిర్వహించారు. అయితే ఒకరిపై కూడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదంటే మామూళ్ళుతో సరిపెట్టుకొంటున్నారు అనే మాటలో సందేహం లేదని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఇలాంటి మోసగాళ్ళపై సంబంధిత అధికారులు తలొగ్గకుండా నిక్కచ్చిగా వారి పనులు వారుచేసి చూపించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



సన్నబియ్యం బస్తాలు

## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆర్ అండ్ బి అధికారు తీరు

### ఎఫ్‌డిఆర్ పనుల టెండర్లలో రాజకీయాలకు వత్తాసు - 3 సార్లు టెండర్లు గడువు పొడిగింపు

రాజంపేట అర్బన్, నవంబరు 27 ప్రభాతవార్త

ఒకవైపు నిధుల లేమితో పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడంలేదు. కాని రాజంపేట నియోజకవర్గంలో పనులు చేసేందుకు ముందుకు వచ్చినా అధికారులు రాజీయ ఒత్తిళ్లతో టెండర్ల గడువు పెంచుతూ పోతున్నారు. ప్రభుత్వ విధానాల కంటే తమ మనుగడ కోసమే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అందుకు ఉదాహరణ నందలూరు - టంగుటూరు రోడ్డుతో పాటు మరికొన్ని పనుల టెండర్లకు సంబంధించిన సమాచారం ఇలా ఉంది. రోడ్లు భవనాలశాఖ ఎఫ్‌డిఆర్ గ్రాంట్ కింద నందలూరు - టంగుటూరు రోడ్డు అభివృద్ధికి టెండర్లు పిలిచింది. అలాగే గుండ్లూరు - అత్తిరాల రోడ్డు పనులు కూడ చేపట్టాల్సి ఉంది. నందలూరు - టంగుటూరు రోడ్డు పనులకు ఈనెలలో టెండర్లు పిలిచారు. 21 నాటికి టెండర్ల గడువు ముగిసింది. స్థానిక వైసిపి నేతే టెండరు దాఖలు చేసినట్లు తెలిసింది. అయితే వారికి ఇష్టం ఉన్న కాంట్రాక్టర్ టెండర్లలో పాలు పంచుకోకపోవడంతో టెండర్ల గడువును పొడిగించారు. దీనికి ఆర్ అండ్ బి అధికారులు కూడ వంత పాడినట్లు తెలుస్తోంది. అందుకు సాకుగా సింగిల్ టెండరు మాత్రమే దాఖలు అయ్యిందన్న ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గనేత ఒత్తిడి చేయడంతో మరలా ఈనెల 25కు పొడిగించారు. ఆ తర్వాత మరొకరు టెండర్లలో పాల్గొన్నట్లు తెలిసింది. అయినా కూడా ఆర్ అండ్ బి అధికారులు వైకాపా నియోజకవర్గ నేత ఒత్తిడికి తలొగ్గి డిసెంబరు 1కి పొడిగించినట్లు సమాచారం. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రాని పరిస్థితుల్లో పనులు చేస్తామని చూస్తుంటే రాజకీయ కారణాలతో వాయిదాలు వేయడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. 88 లక్షల వ్యయంతో ఈ పనులను టెండర్లు పిలిచారు. అలాగే గుండ్లూరు - అత్తిరాల రోడ్డు పనులు కూడ త్వరగా చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు నిబంధనల మేరకు రాజకీయ ఒత్తిదులకు తలొగ్గకుండా టెండర్ల ప్రక్రియ చేపట్టాలని గుత్తేదారులు డిమాండ్ చేస్తున్నారు.



అధ్వాన్నంగా ఉన్న నందలూరు - టంగుటూరు రోడ్డు

## 28న ప్రజా పిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం రద్దు

### -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి.నవంబర్ 27 ప్రభాతవార్త

ఈ నెల 30న మదనపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన జరగనున్న నేపద్యంలో జిల్లా అధికారులందరు ముఖ్యమంత్రి పర్యటన విధుల లో నిమగ్నమై ఉన్నందును ఈ నెల 28న సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లో జరిగే ప్రజా పిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరు గమనించాలని, అనవసర వ్యయప్రయాసలకోర్చి 28వ తేదీ సోమవారం జిల్లా ప్రధాన కేంద్రం రాయచోటికి స్పందనలో పిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 16 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

### - 49 దుంగలు, 2 కార్లు, ఒక లారీ స్వాధీనం





కడప క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త:

జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాలనపడుతున్న స్మగ్లర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 49 ఎర్రచందనం దఉంగలు, 2 కార్లు, ఐచర్ లారీ స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆదివారం ఉదయం తమ సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు లంకమల అడవి నందు ఎర్రచందనం చెట్లను నరికి దుంగలుగా మార్చి రవాణాకు సిద్ధంగా ఉంచడంతో దాడులు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు. బద్వేలు ప్రధాన రహదారి నందు గల రాణిబావికి దక్షిణం వైపు తమిళ కూలీలు అయిన తమిళనాడు, తిరువన్నామలై జిల్లా, మరక్కనూర్ గ్రామానికి చెందిన వెల్లియాన్ దశరథ మరో 15 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి దుంగలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ముఠా వెనక ఉన్న కొంత బడా స్మగ్లర్లు ఉన్నట్లు తెలిసి వారిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన స్మగ్లర్ వదశరథతో పాటు తిరువన్నామలై జిల్లా, వేల్చనుర్ గ్రామానికి చెందిన చెంద్రయాన్ సేతు, సేలం జిల్లా, నెయ్యంమలై గ్రామానికి చెందిన పూచ్ స్వామికాన్, విల్లుపురం జిల్లా ఐచంగ్‌కాడ్ గ్రామానికి చెందిన అర్జున్ స్వామినాథన్, రాజంపేట, మన్నూరుకు చెందిన పాకం శ్రీనివాసులు, కల్లకుర్చి జిల్లా నక్కవలైపు గ్రామానికి చెందిన అన్నామలై శేఖర్, కల్లకుర్చి జిల్లా వెల్లిమలై తాలూకాకు చెందిన తంగవేల్ సత్యరాజ్, కల్లకుర్చి జిల్లా మేలతుక్కలి గ్రామానికి చెందిన చిన్నతంబి సెల్వరాజ్, ధర్మన్ వడివేల్, అండి కాసి, ముర్గేసన్ అజకురాజ్, అన్నామలై సెల్వరాజ్, పెచ్చన్ కమల కన్నన్, ఎల్లా అంకయ్య, బి.మఠం మండలం టి.రామాపురం గ్రామానికి చెందిన జంపంగి నవీన్‌కుమార్, ఎర్రంపల్లి జయపాల్ అనే 16 మందిని అరెస్టు చేశామన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. స్మగ్లర్లను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఏఎస్పీ తుషార్ డూడి, డీఎస్పీ చెంచుబాబు, మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్, టాస్క్‌ఫోర్స్ సీఐలు, పోలీసు అధికారులు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



## గ్రామం ఒకచోట... సచివాలయం మరొకచోట

### మండలంలో ఉన్న సచివాలయాల తీరు

### గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో నాగిరెడ్డిపల్లె సచివాలయం-2

### ప్రస్తుతం ఏపని జరగాలన్నా సచివాలయమే కీలకం

నందలూరు, నవంబరు 27 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గాంధీ కలలు కన్న స్వరాజ్యాన్ని తీసుకురావడానికి ప్రజలకు అందుబాటులో ఉండేలా సచివాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో 2 వేల మంది జనాభా కలిగిన ప్రదేశంలో సచివాలయాన్ని నిర్మించి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకొన్న మొదటి నిర్ణయం. దానికి భిన్నంగా నందలూరు మండలంలో సచివాలయాల నిర్మాణాలు జరుగుతున్నాయి. మండలానికి జనాభా ప్రాతిపదికన 12 సచివాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతికి 3 సచివాలయాలను కేటాయించగా వాటిలో ఒక్కటి కూడ ఇప్పటివరకు పనులు పూర్తి కాక అద్దె భవనాల్లోనే కార్యకలాపాలు సాగిస్తున్నారు. నాగిరెడ్డిపల్లె సచివాలయం-2ను గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో నిర్మాణాలు చేపడుతుండడం ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్ని ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్న సచివాలయాలను అందనంత దూరంలో సచివాలయాలను ఏర్పాటు చేయడం చాలా దారుణమని ప్రజలు వాపోతున్నారు. దీనికితోడు రైతుభరోసా కేంద్రాలు కూడ గ్రామాలకు ద ఊరంగానే ఏర్పాటు చేయడం శోచనీయం. ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ఏర్పాటు చేసిన సచివాలయాలను (మిగతా IIవ పేజీలో)



నిర్మాణంలో ఉన్న సచివాలయం

## టంగుటూరు రోడ్డులో ప్రభుత్వ భూమి కబ్జా

### అమ్మి సొమ్ము చేసుకొంటున్న నేత



ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న దృశ్యం

రాజంపేట అర్బన్, నవంబరు 27 ప్రభాతవార్త

అది నందలూరు - టంగుటూరు ప్రధాన రహదారి. ఒకవైపు ఆర్ అండ్ బి స్థలం. మరోవైపు ప్రభుత్వ భూమి. సర్వేనంబరు 885. ఇది పక్కా ప్రభుత్వ భూమి. కాని స్థానిక బిసి నేత ఒకరు తన జాగీరు అన్నట్లు ప్లాట్లు వేసి విక్రయిస్తున్నాడు. అమాయకుల నుంచి సొమ్ము చేసుకొంటున్నారు. అడిగే దిక్కు లేదు. రోడ్డు ఆక్రమిస్తున్నా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోరు. రెవెన్యూ భూమిలో అక్రమంగా ఆక్రమించి ఇళ్లు కడుతున్న స్థానిక విఆర్‌ఒ పట్టించుకోరు. మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోరు. ఏమంటే మండల నేత ఆదేశాలు ఉంటేనే ఏ ఫిర్యాదుపై అయినా అధికారులు స్పందిస్తారు. లేదంటే ప్రభుత్వ భూమి ఆక్రమించినా దిక్కులేదు. ఆర్ అండ్ బి స్థలంలో కట్టినా స్పందించే పరిస్థితి లేదు. ఇదీ అధికారుల పరిస్థితి. ఈ అక్రమాలపై ఇకనైనా రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# ఐతే..లక్షాధికారి..లేదా బిక్షాధికారి

### టమోటా రైతన్న పరిస్థితి





రామసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త :

లాటరీ జూదం తరహాలో టమోటా పంట రైతు పరిస్థితి మారుతోంది. మండలంలో టమోటా పంటసాగు చేస్తున్న రైతులు కొందరు లక్షాధికారులు అవుతున్నారు. మరికొందరు బిక్షాదికారులుగా మారుతున్నారు. ఈ పంటలు సాగు చేసుకొన్నరైతులు నష్టపోయి ఐపి దాఖలు చేసే స్థాయికి దిగజారిన పరిస్థితి పలు ప్రాంతాల్లో నెలకొంది. సాధారణంగా టమోటా పంట సాగు చేసేందుకు రెండు విధాలుగా పాటిస్తున్నారు. ఒకటి నాటిరకం టమోటా, మరోకటి కట్లు నాటే రకం. మొదటి రకం రైతు సాగుచేసేందుకు ఎకరాకు రూ.50నుంచి 70 వేలు వరకు ఖర్చు అవుతుంది. రెండవ రకం సాగుచేసేందుకు ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకుఖర్చు అవుతుంది. దిగుబడి వచ్చే సమయంలో ధరలు నిలకడగా ఉంటే అదాయం లభించి లక్షాధికారులవుతారు. ధర లేక పోతే బిక్షాదికారులుగా మారడం జరుగుతుంది. మండలంలో ఇటీవల కురిసిన కొద్ది పాటి వర్షాలకు, తీవ్ర మంచు ప్రాభల్యానికి టమోటా పంట పూర్తిగా నల్లగా మారడం, దెబ్బతినడం జరిగింది. ఎకరాకు 200 కావాల్సిన క్రేట్లు 10 క్రేట్లు కూడా రావడం లేదు. మూడు నెలలుగా ధరలు దూబూచిలాట ఆడు తున్నా యి. మండలంలో దాదాపు వందలాది ఎకరాల్లో పంట సాగు జరుగుతోంది. ఉద్యాన వనశాఖ అధికారులు పర్యవేక్షణ ఎంతగానో అవసరం.

## మహాభారత విజ్ఞాన సర్వస్వము గ్రంథ ఆవిష్కరణ

కడప కార్పొరేషన్, నవంబరు 27, ప్రభాతవార్త:



మహాభారత విజ్ఞాన సర్వస్వం గ్రంథాన్ని విశ్రాంతి ఇంజినీర్ పుత్తా పుల్లా రెడ్డి రచించడం గొప్ప విషయమని డా.పుత్తా బాలిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఐఎంఏ హాల్లో గ్రంథావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ రచయిత పుత్తా పుల్లారెడ్డి మాట్లా డుతూ మహాభారత విజ్ఞాన సర్వసము రచించడం పూర్వజన్మ సుకృతమన్నారు. 32వేల పేజీలు ఉన్న ఈ గ్రంథాన్ని రచించడానికి సుమారు 12ఏళ్ల కాలం పట్టిందన్నారు. రాఘవేంద్ర పబ్లిషర్స్ సహకారంతో ఈ పుస్తకాన్ని పబ్లిష్ చేసి నట్లు తెలిపారు. రిటైర్డ్ అయ్యాక 17 పుస్తకాలు రచించినట్లు తెలిపారు. రాఘవేంద్రరావు మాట్లా డుతూ తెలుగు సాహిత్యంలో ఈ గ్రంథం శాశ్వతంగా నిలిచి పోతుందన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తాం

కడప కార్పొరేషన్, నవంబరు 27, ప్రభాతవార్త:



విద్యార్థులకు విద్య బోధన చేస్తూ ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి, రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుపై ఎస్ఆర్ టీఎఫ్ ఆవిర్భవించడం శుభ సూచకమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, మేయర్ సురేష్‌బాబులు అన్నారు. స్థానిక శ్రీనివాస రెసిడెన్సీ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్ఆర్‌టీఎఫ్) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు వారధిగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. 34 సంఘాల మద్దతు ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాల్సిందిగా ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ టీఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫుడ్‌కోర్డుకు వ్యతిరేకంగా నిరసన

కడప కార్పొరేషన్, నవంబరు 27, ప్రభాతవార్త:



మరియాపురం చర్చి పక్కన రోడ్డుకు ఇరువైపులా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడం మానుకోవాలని మరియాపురం చర్చి విచారణ గురువు ఫాదర్ బిరుసు రాజా అన్నారు. కడప మరియాపురం చర్చి ఎదుట క్రైస్తవులు, ఫాదర్లు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చి దగ్గర వ్యాపారాలు తగదన్నారు. దీని కారణంగా చర్చి కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతుం దన్నారు. కార్పొరేషన్ అధికారులు ఫుడ్ కోర్టులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండీ ఆల్ఫన్స్, జైపాల్, జోసెఫ్, స్వర్ణలత, క్రైస్తవులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణే సంస్థ ఆశయం

కడప కార్పొరేషన్, నవంబరు 27, ప్రభాతవార్త:



మానవ హక్కుల రక్షణే ధ్యేయంగా పని చేస్తున్నట్లు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఛైర్మన్ సింగమాల వెంకట రమణయ్య తెలిపారు. ఆదివారం కడప ప్రకాష్‌నగర్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా కమిటీల నియామకం జరిగింది. నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యులు క్రమశిక్షణతో, నిజాయితీగా పని చేయాలని సూచించారు. బోర్డు డైరెక్టర్లు దొరసానిపల్లి శ్యాం, ఇరువూరి సుబ్బారావు, రాష్ట్ర డైరెక్టర్ రాజారావులు మాట్లాడుతూ ప్రజా సేవ చేస్తూ నిబద్ధతతో పని చేయాలన్నారు. రాష్ట్ర ఛైర్మన్ మంత్రాల శ్రీరాములు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఛైర్మన్ షఫీ అహ్మద్, స్టేట్ డిప్యూటీ ఛైర్మన్ మస్నీరు నారాయణ స్వామి, కడప జిల్లా ఛైర్మన్ జడ కొండయ్య, జిల్లా సెక్రటరీ కానాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఛైర్మన్ రమ ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థ బలోపేతానికి పాటుపడతా మన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్సీ సీఐ స్టేట్ లీగల్ ఛైర్మన్ దద్దనాల ప్రవీణ్, స్టేట్ టెక్నికల్ ఛైర్మన్ డి.ప్రసన్నకుమార్, సురేష్, కేపీ ప్రవీణ్, వీఎస్ ముస్తాక్ పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోక పోటీలు

కడప కార్పొరేషన్, నవంబరు 27, ప్రభాతవార్త:



గీత జయంతి పర్వదిన సంద్భంగా టీటీడీ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్త పోటీలను స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ క్లస్టర్ సూపరింటెండెంట్ ఢిల్లీరెడ్డి, ప్రోగ్రాం అసిస్టెంట్ గోపీబాబులు మాట్లాడుతూ భగవద్గీత భక్తి యోగం శ్లోకాలు 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించినట్లు తెలిపారు. 18 ఏళ్లలోపు ఆపై వయసు గల వారికి సంపూర్ణ భగవద్గీత శ్లోక పోటీలను నిర్వహించినట్లు వెల్లడించారు. దామోదరమ్మ, విజయభాస్కర్, స్వామి, మూలే రామునిరెడ్డి, సుబ్బారెడ్డి, శివారెడ్డి, రామచంద్రయ్య పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవమరించారు. కార్యక్రమంలో రామకృష్ణ మఠం శ్రీనివాస ఆనంద స్వామి, ధర్మాచార్యులు, రామ్‌మహేష్ పాల్గొన్నారు.

## సగర (ఉప్పర) సంఘీయులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సగర కులస్తులంటే తనకు ఎంతో అభి మా నం అని ఉప్పర కులానికి చెందిన భగీరథ మహర్షి విగ్రహం ఆవిష్కరణ మరియు సగర కులస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం స్థానిక ఎగ్జిక్యూటివ్ హెల్త్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ సగర కులస్తుల ఆత్మీయ సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథుడు మహాపురుషుడు అని ఆయన కొనియాడారు ఉప్పర కులస్తులు ఉప్పు తయారు చేసే వారిని శ్రామికులుగా కార్మికులుగా కొనసాగుతున్నారన్నారు. సగర కులంలో పేదరికం ఎక్కువగా ఉంద న్నారు ఈ పేదరికం అధిగమించేందుకు వారి అభివృద్ధికై తన సాయి శక్తులా కృషి చేస్తానన్నారు. సమాజంలో వారు గౌరవంగా ఉండేందుకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉప్పర కులస్తులు ఏ సమస్య మీకు ఎదురైన తనను సంప్రదిస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు సగర కులస్తులకు ఎదురవుతున్న సమస్యల గురించి ఆయనకు వివరించారు అనంతరం వారందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు కార్యక్రమంలో సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి మరియు సగర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రావిశాస్త్రి శత జయంతి సభ

ప్రొద్దుటూరు అర్బర్, నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రగతిశీల సాహిత్య దీప ధారి రాచకొండ విశ్వనాథశాస్త్రి అని ఈ తరానికి రావిశాస్త్రి సభలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. ఆదివారం స్థానిక రోటరీక్లబ్ లో రాచకొండ విశ్వనాథ శాస్త్రి (రావిశాస్త్రి) శత జయంతి సభ ఘనంగా నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక, విరసం, అరసం, సాహితీ ప్రవంతి, సాహిత్య సంఘాలన్నీ కలిసి రావిశాస్త్రి సాహిత్యం పై సదస నిర్వహించారు. ఈ సదస్సుకు వైవియా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సాహిత్యా భిమానులు, జనవిజ్ఞాన వేదిక, విరసం, అరసం, సాహితీ ప్రవంతి, సాహిత్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డిఈవోపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

**-రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల డిమాండ్**

రాయచోటి టౌన్.నవంబర్ 27

ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా డిఈవో రాఘవరెడ్డిపై వస్తున్న ఆరోపణలను ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేవారు. ఆదివారం ప్రజా సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సవవేశం నిర్వహించారు. సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఓపిడిఆర్ నాయకులు ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యావ్యవస్థను గాడిలో పెట్టవలసిన విద్యాశాఖాధికారి విద్యారంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. డిఈవో పైన నిజనిర్ధారణ కమిటి వేసి విచారణ జరపాలన్నారు. ఈయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, పిఎస్‌యు సుబ్బరాయుడు, ఆర్ఎస్‌యు రాష్ట్ర నాయకుడు ప్రశాంత్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకుడు సుబ్బారెడ్డి, ఆర్ఎస్ఎఫ్ నాయకులు ఉత్తన్న, సిఐటియు జిల్లా కన్వినర్ రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాద్యక్షుడు రమణ, ఫక్రుద్దీన్, బిఎస్‌పి అద్యక్షుడు యుగందర్, మరియు పలు విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు పాల్గొన్నాయి.

## విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేయాలి

వేంపల్లె, నవంబరు 27,

ప్రభాతవార్త :



భోజనం ప్యాకెట్లను వృద్ధులకు ఇస్తున్న విద్యార్థులు

విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేయాలని ఎన్‌సీసీ ఉపాధ్యాయుడు గోపాల్‌నాయక్, మిలటరీ జవాన్ కార్తీక్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో అన్నదానం చేయడంతో పాటు రోడ్లపై తిరుగుతున్న అనాథ వృద్ధులకు భోజనం ప్యాకెట్లను విద్యార్థులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఎన్‌సీసీలో భాగస్వామ్యం కావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఎన్‌సీసీ క్రమ శిక్షణను నేర్పుతుందన్నారు. ఎన్‌సీసీలో ఉన్న ప్రతి విద్యార్థి సేవా కార్యక్రమాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవతా సేవలు మరింతగా విస్తృతపరుద్దాం

చిట్వేలి, నవంబరు 27 ప్రభాతవార్త



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేలిశాఖ సేవలను మరింతగా విస్తృత పరచాలని కమిటీ పెద్దలు పేర్కొన్నారు. ఆదివారం మానవతా సలహా కమిటి సభ్యులు తిరుమల విశ్వనాథం అధ్యక్షతన శ్రీసాయి వికాస్ స్కూల్ నందు ఉదయం నెలవారి సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీ పెద్దలు తురక రంగారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో మానవతా సేవలను మరింతగా బలోపేతం చేసేందుకు కమిటి సభ్యులు సహకరించాలని అన్నారు. నవంబరు నెలలో నిర్వహించిన, డిసెంబరులో నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. మరొక శాంతి రథాన్ని అందుబాటులోకి తేవాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల మానవతా ఛైర్మన్ సురేంద్రరెడ్డి, అధ్యక్షులు మునిరావు, కార్యదర్శి సాయిరాం, వీరాంజనేయరాజు, ఆకేపాటి వెంకటరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారికి ఉదయం అల్పాహార విందును ఏర్పాటు చేశారు.

## మాకం సత్యనారాయణ సేవలు అభినందనీయం

బద్వేలు అర్బన్, నవంబరు 27

ప్రభాతవార్త :



డెకరేషన్ మాకం సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం.

బద్వేలు పట్టణంలో గత 4 రోజుల క్రితం నెల్లూరు రోడ్‌లోని సత్యా హైవే టౌన్‌షిప్‌లో మొట్టమొదటి సారిగా నిర్వహించిన ఆర్యవైశ్య కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్యులంతా భారీ స్థాయిలో ఒక వేదికపైకి రావడం పట్ల అక్కడ పండుత వాతావరణం సంతరించుకోవడంతో డెకరేషన్ మాకం సత్యనారాయణ అవసరమైన ఏర్పాట్లు చేయడంలో ఎక్కడ ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చొరవ చూపడం పట్ల శనివారం ఆర్యవైశ్య కార్తీక వన భోజనాల గ్రూప్ ఆర్గనైజర్స్ టీమ్, బాలాజీ గ్రూప్ ఎండి కె.వి.సుబ్బారావు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వార్త విలేకరి వల్లంకొండు వెంకట రమణ, మదళ్ళపల్లె సునీల్ కుమార్, కొండపల్లి సుభాష్ కుమార్‌తో పాటు పలువురు మాకం సత్యనారాయణను శాలువాతో సత్కరించి, వారిని అభినందించారు. బద్వేలు పట్టణంలో మొట్టమొదటి సారిగా నిర్వహించిన ఆర్యవైశ్య కార్తీక వన భోజనాల ఏర్పాట్లను గ్రూప్ ఆర్గనైజర్స్ చేసిన ఏర్పాట్లపై వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ వారి వంతు రూ.5116లు విరాళం అందజేసి కమిటీ సభ్యులను వారు అభినందించారు. ఆర్యవైశ్య కార్తీక వన భోజన మహోత్సవానికి సంబంధించిన జమా ఖర్చులను పలువురు సమావేశమై తెలిపారు.

## ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త:

ఎయిడ్స్ అనే మహమ్మారిని తరిమి కొట్టాలని ప్రజా చైతన్య సంస్థ సేవా సంఘం మేనేజర్ వీఎన్ ప్రసాద్ పేర్కొ న్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లె 3 రోడ్ల కూడలి ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ కడప వారి సహకారంతో లక్కిరెడ్డిపల్లె 3రోడ్ల కూడలిలో నటరాజ కళాజాత బృందంచే హెచ్ఐవీ నాటక ప్రదర్శనలు డప్పులతో పాటలు పాడి జాగృతి కల్పించారు. కళాజాత బృందం మ్యాజిక్ షోల ద్వారా వీధి నాటకాల ద్వారా హెచ్ఐవీని ఎలా అరికట్టాలి అనే అంశాలపై కళా బృందం చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.చక్రపాణి, డీఆర్పీ షేక్ అల్లావలీ, సీఎల్‌డబ్ల్యూఏ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీ బాషా సేవలు చిరస్మరణీయం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త



స్థానిక గీతాశ్రమంలోని ఎస్వి డిగ్రీ కళాశాల నందు పొద్దుటూరు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎదురూరు మహబూబ్ బాషా సంస్మరణ సభ నిర్వహించారు. కార్య క్రమంలో బాష పట్ల ఉన్న అనుబంధాలు అనుభవాలను వచ్చిన పుర ప్రముఖులు పంచుకున్నారు. బాష సేవలు చిరస్మరణీయమని, ఆయన మరణం ప్రొద్దుటూరు పట్టణానికి తీరనిలోటని తెలిపారు. కార్యక్రమంలో శతావ ధాని నరాల రామారెడ్డి, జింకా సుబ్రహ్మణ్యం, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, ఐఆర్ఎస్ రామనాథ రెడ్డి, మల్లికార్జునరావు, గోశాల ఆర్గనైజర్ డాక్టర్ రామ సుబ్బారెడ్డి, మల్లెల రాజారాం రెడ్డి, లక్ష్మీ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, యూత్ క్రికెట్ క్లబ్ సుధీర్ నాయుడు, కరస్పాండెంట్ గౌతమ్ హైస్కూల్ జిలాన్ భాష, శంకర్ రెడ్డి, మురళి కృష్ణ, బికారి సాహెబ్, కొండా రెడ్డి, షేక్ బాబు , గోపాల్ రెడ్డి, బసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నడిగడ్డ సుధాకర్, శివారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి, శివారెడ్డి, చరణ్, రాఘవ, రమణ ,సతీష్, సుబ్బయ్య పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంటు సెలక్షన్స్

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నాలగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంటు సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ప్లేస్‌మెంట్‌లను ఏరోప్రో సాఫ్ట్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెని వారు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు రాత పరీక్ష, ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 13మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, కంపెనీ మేనేజర్లు రెడ్డిశేఖర్, బాలక్రిష్ణారెడ్డి, ప్లేస్‌మెంటు ఆఫీసర్ మనోజ్‌కుమార్, లోకేష్, మునికుమార్, వివిధ విభాగాల హెచ్ఓడిలు పాల్గొన్నారు.

## సేవాభావం ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

గాలివీడు.నవంబర్ 27

ప్రభాతవార్త



సేవాభావం సంస్థ ఆధ్వర్యంలో 18 రోజులుగా అయ్యప్ప భక్తులకు అన్నదానం కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు ఆర్యశంకర్ పేర్కొన్నారు. మండలంలోని కుమ్మరపల్లి పెద్దచెరువు కట్ట మీద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మందిరంలో దాదాపు 100 మంది అయ్యప్ప మాలాదారులకు ప్రతి రోజు మధ్యాహ్నం బిక్షను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం సంస్థ అధ్యక్షులు ఆర్యశంకర్ సొంత నిధులతో పాటు దాతలు ఎన్ఆర్ఐ టీడీపి నాయకులు చెంచు వేణుగోపాల్‌రెడ్డి, కె.శ్రీకాంత్‌రెడ్డి, శ్రీరామజ్యువెలర్స్ కిరణ్, రామ్‌వికాస్, ఎ.శ్రీకాంత్, మోహన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి ఆర్థికంగా సహకారం అందిచారన్నారు. కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులకు బిక్షను ఏర్పాటు చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## గుంతలు రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి

గాలివీడు.నవంబర్ 27 ప్రభాతవార్త



గుంతలు రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అరవీడు గ్రామం ఎల్లంపల్లి వద్ద ప్రధాన రహదారిలో ఏర్పడ్డ గుంతలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాలివీడు మదనపల్లి మార్గంలో ఎల్లంపల్లి వరకూ రోడ్డు పూర్తిగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారయ్యిందన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారడమే గాక పాదాచారుల నడక నరకప్రాయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ గుంతల్లో వాహనదారులు అదుపుతప్పి గాయాల పాలవుతున్నారన్నారు. ప్రయాణికులు ప్రాణాలు పోతేగాని అధికారులు స్పందించరా అని ప్రశ్నించారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తుల పనులు చేపట్టాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లవకుమార్, దీపక్, ఓబులేసు, రమణయ్య, విశ్వనాథ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ కుటుంబానికి 20వేల ఆర్థికసాయం

**-డ్రైవర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం : వాల్మికి సంఘ నాయకులు**

రాయచోటి.నవంబర్ 27 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా సానిపాయి దగ్గర ఈ నెల 19వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ మహేంద్ర కుటుంబానికి ముడిసరుకులతో పాటు 20వేల రూపాయల ఆర్థిక సాయాన్ని వాల్మికి సంఘనాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బుజ్జిబాబు మాట్లాడుతూ గాయపడిన డ్రైవర్ కుటుంబాన్ని తాము అన్ని విధాల ఆదుకుంటామని వివిధ పట్టణాలలో నివసిస్తున్న వాల్మికి సంఘ నాయకులు దగ్గర నుంచి ఆర్థిక సాయాన్ని కూడా అందజేస్తామని, డ్రైవర్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. నిరుపేదలయిన ఈ డ్రైవర్ కుటంబానికి ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అన్నారు. గాయపడిన డ్రైవర్‌కు నలుగురు చిన్న చిన్న పిల్లలు ఉన్నారని, వారిని చూస్తుంటే మాకు చాలా బాధ కలిగిస్తుందని వారన్నారు. ఈ కార క్రమంలో పాల్గొన్న వాల్మికి సంఘ నాయకులు ఎం.రామాంజనేయులు, ఎం.రమేష్, ఎం.నాగసుబ్బయ్య, రామయ్య, సూరి, వి.మోహన్, నాగేష్ పలువురు వాల్మికి సంఘం సోదరులు పాల్గొన్నారు.

## లోకేష్ మా టార్గెట్ అంటున్నారంటే, లోకేష్‌ను చంపేస్తారా?

**చంద్రశేఖర్ రెడ్డి మాటలు బజారు రౌడీ కంటే హీనంగా ఉన్నాయి!**

**-గాజుల ఖాదర్‌బాషా**

రాయచోటి.నవంబర్ 27

ప్రభాతవార్త



రాష్ట్రాన్ని సర్వనాశం చేయడానికి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అందరిని టార్గెట్ చేసి చంపేందుకేనా వైఎస్సార్‌సి పార్టీ ఉన్నదని, పార్టీలో ఉండే నాయకులను కంట్రోల్ చేయలేక క్రమశిక్షణారాహిత్యాన్ని ప్రోత్స హిస్తున్నట్లు కనిపిస్తున్నదని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కుమారుడు లోకేష్, కుటుంబసభ్యులని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు ఇష్టానుసారంగా దూసించినా చర్యలు తీసుకోలేకపోతున్నారన్నారు. తోపుదుర్తి సోదరుడు వ్యాఖ్యలుపై డిజిపి రాజేంద్రనాద్ రెడ్డి ఎందుకని సుమోటోగా కేసు నమోదు చేయలేదని అన్నారు. అతని లాగా టిడిపి వారు మాట్లాడి ఉంటే మీరు ఊరుకునే వారా అని డిజిపి ని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాయచోటి రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, చిన్నమండెం మండల అధ్యక్షులు బెల్లం నరసింహారెడ్డి, సంబేపల్లి మండల అధ్యక్షులు రెడ్డెయ్యయాదవ్, రాయచోటి పట్టణ అధ్యక్షులు ఖాదర్‌వలి, రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతం హరి, అమర్‌నాధరెడ్డి, రాజంపేట పార్లమెంటరీ మైనార్టీ సెల్ ఉపాద్యక్షులు అభూజర్, టీడిపి సీనియర్ నాయకులు మోటకట్ల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో షుగర్ టెస్ట్ స్ట్రిప్స్ పంపిణీ

సంబేపల్లి.నవంబర్ 27 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లయన్ బి.ఆనంద్, అనిత దంపతులు కుమారుడు బి.వెంకటయశ్వంత్ పుట్టిన రోజు సందర్భంగా అన్నమయ్య జిల్లా సంబేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి 300 షుగర్ టెస్ట్ స్ట్రిప్ ్సలను అందజేయడం జరిగిందని అద్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడ చూసినా షుగర్‌తో బాధపడుతున్నారని ఆసుపత్రికి వెళ్లి టెస్టులు చేపించుకునే వాళ్ల కోసం షుగర్ టెస్ట్ స్ట్రిప్స్‌ల కొరతను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి వాటిని అందజేయడం జరిగిందన్నారు. అనంతరం సంబేపల్లి మెడికల్ ఆఫీసర్ డా.సూర్యనారాయణరెడ్డి మట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు అభినందనీయమని, ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న బి.వెంకటయశ్వంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యక్షులు లయన్ హరీష్ చంద్ర, కార్యదర్శి లయన్‌షేక్ ఇందాద్ అహ్మద్, లయన్ బిఎంఆర్ నాగిరెడ్డి, దాత కుటుంబ సభ్యులు వర్షిత, ఫకృద్దీన్, ఆబిద్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు ఎన్‌సీసీలో భాగస్వామ్యం అవడం గర్వకారణం



మాట్లాడుతున్న సబ్‌జైలు సూపరింటెండెంట్ అయ్యవారిరెడ్డి

పులివెందుల, నవంబరు 27, ప్రభాతవార్త :

విద్యార్థులు చదువుతో పాటు ఎన్‌సీసీలో భాగస్వామ్యం అవడం గర్వకారణం అని పులివెందుల సబ్ జైలు సూపరింటెండెంట్ అయ్యవారిరెడ్డి అన్నారు. పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన 74వ జాతీయ ఎన్‌సీసీ 30(ఎ)డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్‌సీసీ విద్యార్థులచే కవాతు వందనం స్వీకరించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మనం చూపించిన శ్రమకు ఫలితంగా ఆర్మీ, పోలీసు శాఖలలో ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ అమల్‌రాజ్ మాట్లాడుతూ చదువు-ఎన్‌సీసీ రెండూ సమానంగా చూస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ సీటీవో వెలవలిసుధీర్, క్యాడెట్లు పాల్గొన్నారు.

## 3నేడు కూచివారిపల్లె సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

రాజంపేట అర్బన్, నవంబరు 27 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం కూచివారిపల్లె శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్స వం సోమవారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ఒక ప్రకటనలో ఏపర్కొం తెల్లవారుజామున కాగడ హారతితో ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 645 గంటలకు అభిషేకం, విష్ణు సహస్ర పారాయణం, గణపతిపూజ, కలశస్థాపన, గణపతి హోమం, బాబా హోమం, పూర్ణాహుతి జరుగుతుందన్నారు. 12 గంటలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించబడుతుందని దగ్గుపాటి పాలబాబు, రెడ్డమ్మలు పేర్కొన్నారు. భక్తులు విరివిగా హాజరై ప్రత్యేక పూజ, అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

## వైసిపి నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

**టిఎన్ఎస్ఎఫ్ నేత పోలి శివ, ఎస్‌సిసెల్ నేత మందా శ్రీను**

రాజంపేట అర్బన్, నవంబరు 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు చెందిన వైసిపి నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లపై దుర్మార్గంగా వ్యాఖ్యలు చేసినా డిజిపి స్పందించకపోవడం దారుణమని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగుదేశంపార్టీ ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు వేర్వేరు ప్రకటనల్లో విమర్శించారు. అధజకారంలో ఉన్న పార్టీ నాయకులు ఎలా మాట్లాడినా పోలీసు ఉన్నతాధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారపార్టీ నేతలకు ఒక విధంగా, ప్రతిపక్షపార్టీల నేతలకు ఒకవిధంగా వ్యవహరించడం సరికాదన్నారు. తమ టార్గెట్ చంద్రబాబునాయుడు, నారా లోకేష్ అని చంద్రశేఖర్‌రెడ్డి వ్యాఖ్యానించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్‌లపై దాడులను పోలీసు ఉన్నతాధికారులు సమర్థిస్తున్నారనా అని వారు ప్రశ్నించారు. జాతి పరిశ్రమ ఏర్పాటు చేయకుండా రాష్ట్రం విడిచి పారిపోయేందుకు ఎవరు కారణమో తోపుదుర్తికి తెలియదా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్‌లపై అవాక్కులు చవాక్కులు పేల్చితే చూస్తూ ఊరుకోమని వారు స్పష్టం చేశారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా

నందలూరు, నవంబరు 27

ప్రభాతవార్త



చెయ్యేరులో పడిపోయిన ఆటో

నందలూరు మండలం నుంచి విహార యాత్రకు వెళ్లిన 15 మంది విద్యార్థులతో పయనిస్తున్న ఆటో చెయ్యేరు నదిలో అదుపు తప్పి బోల్తాపడింది. అదే ప్రాంతంలో స్థానికులు విషయాన్ని గమనించి నీటిలో పడిపోయిన ఆటో నుండి విద్యార్థులను సురక్షితంగా కాపాడారు. రాజంపేట నుండి టంగుటూరు, ఓబిలికి బస్సు సౌకర్యం లేకపోవడంతో రాజంపేట నుండి టంగుటూరుకు ఆటోలో వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకొంది. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం లేకపోవడంతో ఉపాధ్యాయులు, బంధువులు ఊపిరి పీల్చుకొన్నారు.

## గ్రామం ఒకచోట... సచివాలయం మరొకచోట

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు అందని దూరంలో ఏర్పాటు చేయడాన్ని స్థానికంగా కొంతమంది నాయకులు కూడ దీనిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేకపోయింది. స్థానికంగానే గ్రామాల్లో ఏర్పాటు చేయాల్సిన ఈ సచివాలయాలకు 40 నుండి 45 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తున్నప్పటికి గ్రామాల్లోనే ఎందుకు ఏర్పాటు చేయడంలేదని, ఎవరి స్వలాభం కోసం గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయాలు గ్రామాల్లో ఏర్పాటు చేయాలని పదే పదే చెబుతున్నప్పటికి నందలూరు మండలంలో ఇందుకు భిన్నంగా ఉండడం ఆలోచనలకు రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నిర్మిస్తున్నటువంటి ఈ సచివాలయాలు గ్రామానికి సుమారు 5 కిలో మీటర్లు దూరంలో ఉందని, అక్కడికి వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోందని, ఆటోవాళ్లు ఇదే ఆసరా చేసుకొని 100 నుంచి 150 రూపాయలు అడుగుతున్నారని ప్రజలు వాపోతున్నారు. దీనికితోడు వ్యయప్రయాసలతో వెళ్లినా అక్కడ పనులు ఒకరోజులో అవుతాయా అంటే అదీలేదని, సచివాలయాలు ప్రజలకు సమస్యలు తీర్చేందుకా, ప్రజలకు ఇక్కట్లకు గురిచేసేందుకా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చాలా మండలాల్లో సచివాలయాలు సొంత భవనాల్లో ప్రారంభమై ప్రజలకు సేవలు అందిస్తుంటే ఎమ్మెల్యే సొంత మండలం, జిల్లాలో 2వ అతిపెద్ద మేజర్ పంచాయతిల్లో అద్దె భవనాల్లోనే కాలం గడుపుతున్నారని, నిధులు వచ్చాయా..? వచ్చి దారి మల్లాయా అనేది అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. ఎమ్మెల్యే ఇప్పటికైనా తన సొంత మండలం పైన అయినా దృష్టి సారించాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## ఆది గాయత్రి వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఆవుల బసిరెడ్డి

కడప, నవంబర్ 27 ప్రభాతవార్త :



చెన్నూరు మండలంలో2014లో స్థాపితమైన ఆది గాయత్రి వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా పేదల నిస్వార్థ ప్రజా సేవకుడు ఆవుల బసిరెడ్డి నీ ఆ సంఘం అధ్యక్షుడు వాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఆదివారం నాడు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆవుల బసిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని నిరుపేద వికలాంగుల అభివృద్ధితోపాటు వారి అభ్యున్నతికి, వికలాంగుల సంక్షేమ సంఘానికి తన వంతు సహాయ సహకారాలను అందించడానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు అంతేకాకుండా కంటి పొరకు సంబంధించి ఆపరేషన్లను ఉచితంగా శంకర నేత్రాలయ వైద్యశాల, టంగుటూరు చారిటబుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం అనంతరాజు పల్లె గ్రామంలో ఈనెల 27 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు ఉచిత శిబిరం జరుగుతుందని ఈ శిబిరానికి ప్రతిరోజు చెన్నూరు గ్రామంలోని కొత్త రోడ్డు నందు రానుపోను వాహనాన్ని కూడా ఉచితం గా ఏర్పాటు చేశామని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కె చిన్న వెంకటసుబ్బయ్య, గౌరవ సలహాదారుడు చింతకుంట మహేశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రెడ్డి ప్రసాద్. రామాయణం రామకృష్ణ, వికలాంగుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో రాముడు బిజీ బిజీ

రాయచోటి.నవంబర్ 27

ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం పలు కార్యక్రమాలలో బిజీ బిజీగా పాల్గొన్నారు. గుంటిమడుగు గ్రామం నల్లగొండపల్లి గ్రామ ప్రజలు స్థానిక మండిపల్లి భవన్‌లో గజమాలతో సత ్కరించారు. లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల పంచాయతీ దేవలంపల్లికి చెందిన ప్రజలు చెన్నకేశవ స్వామి ఆలయానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో రెస్టారెంట్‌ను రాంప్రసాద్‌రెడ్డి ప్రారం భించారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## వేంపల్లెలో ఎగ్జిబిషన్

వేంపల్లె, నవంబరు 27,

ప్రభాతవార్త :



వేంపల్లె వాసులకు ఆహ్లాదం కోసం స్థానిక పులివెందుల రోడ్డులోని కందుల ఐటీఐ పక్కన శ్రీసాయిగణేష్ ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు మేనేజరు నాగరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5.30 నుండి 9.30గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందన్నారు. జెయింట్‌వీల్, బ్రేక్‌డ్యాన్స్, కొలంబస్, చిన్నపిల్లల కోసం వాటర్‌బోట్, కార్‌బైకు, జంపింగ్, ఇతరత్రా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా మీకు దగ్గరలోనే పిల్లల కోసం అనేక రకాల ఆట పరికరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే సరసమైన ధలకు తినుబండారాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఎగ్జిబిషన్‌ను తిలకించాలని ఆయన కోరారు.

## నేడు కలెక్టర్ గిరీష్‌చే లిప్ కార్యక్రమం ప్రారంభం

రాయచోటి.నవంబర్ 27 ప్రభాతవార్త

విద్యార్తులు చదివే తరగతులకు తగిన విద్యాసామర్థ్యాలను పెంపొందించ దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించ తల పెట్టిన లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (లిప్) ను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సోమవారం రాయచోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాపేటలో లాంఛనంగా ప్రారంభిస్తారని జిల్లా విద్యాశాఖాధి కారి రాఘవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నుంచి ఎనిమిదవ తరగతి విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను పెంపుదలకు ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో కనీసం బాషా సామర్ద్యాలు గణిత సామర్ద్యాల పెంపుదల మీద ఉపాధ్యాయులు దృష్టి సారిస్తారు. విద్యాశాఖ యుని సెఫ్ సిప్స్ సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో ఇప్పటికే జిల్లా స్థాయి రిసోర్స్‌పర్సన్‌లకు 6 నుంచి 8 తరగతులు బోధించే ఉపాధ్యా యులకు శిక్షణ పూర్తయిందని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్య క్రమం సోమవారం నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు.

## బీసీల పట్ల వైకాపా కపట నాటకం

వేంపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త



బీసీల పట్ల వైకాపా ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోందని, కపట నాటకం ఆడుతోందని, బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 1970లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి జీవోనెం. 1793 ద్వారా బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 25శాతం రిజర్వేషన్లు కల్పించా రన్నారు. అప్పటికి టీడీపీ, వైఎస్ఆర్‌సీపీలు పుట్టలేదన్నారు. చంద్రబాబు రాజ కీయాల్లోకి రాలేదని, గన్ పుట్టనేలేదని అన్నారు. ఈ రిజర్వేషన్ల మూలంగా లక్షలాది మంది బీసీ యువతి, యువకులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది ఉన్నత ప్రమాణాలతో జీవిస్తున్నారన్నారు. 1993లో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో గ్రామ పంచాయతీ, స్థానిక ప్రభుత్వాలలో బీసీలకు 34 రిజర్వేషన్లు కల్పించారన్నారు. అప్పటికీ వైకాపా పుట్టలేదన్నారు. వైకాపాకు బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే పార్టీ అధ్యక్ష పదవి లేదా ముఖ్యమంత్రి పదవి రెండింటిలో ఒక దానిని బీసీలకు ప్రకటించాలని తులసిరెడ్డి సవాల్ విసిరారు.

## 25 వసంతాలు పూర్తి చేసుకున్న మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమం

వేంపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త :



వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఉన్న మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమం 25వసంతాలు పూర్తి చేసుకుంది. దీంతో ఆదివారం వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాం డెంట్ రమణారెడ్డిలు ముఖ్య అతిథులు హాజరై ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్యను ఘనంగా సత్కరించారు. ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాం డెంట్ రమణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనాథ వృద్ధుల కోసం నిత్యావసర సరుకులను పంపిణీచేశారు. మానవతా ఛైర్మన్ చక్రపాణిరెడ్డి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన బాడీ ఫ్రీజర్లకు భద్రత కోసం దాత మునిరెడ్డి రూ.10వేలు నగదును అందించారు. బిల్డర్ రామలింగారెడ్డి కుమారుడు పవన్ భార్గవ్‌రెడ్డి 9వ వర్ధంతి సంద్భంగా ఆయన కుటుంబ సభ్యులు అనాథ వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవత సేవా సంస్థ అధ్య క్షుడు కావలి క్రిష్ణతేజ, శ్రీకృష్ణ ఆలయ ఛైర్మన్ రామాంజనేయులు, పులి వెందుల బ్లడ్‌బ్యాంకు నిర్వాహకుడు రాజు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప మండల పూజ

పులివెందుల రూరల్, నవంబరు 27, ప్రభాతవార్త :

పులివెందులలోని మిట్టమల్లేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం అయ్యప్ప స్వామి 37వ మండల పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు ఆలయ కమిటి సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మధ్యాహ్నం నుండి అన్న దానం, సాయంత్రం కేరళ వాయిద్యాల నడుమ అయ్యప్ప గ్రామోత్సవం ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తాదులు తరలిరావాలని వారు కోరారు.

## అనర్హుల ఓటు నమోదు రాజ్యాంగ అపహాస్యం

### - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్

బద్వేలు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త :

త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో అనర్హులను ఓటర్లుగా నమోదు చేసి రాజ్యాంగాన్ని అపహాస్యపాలు చేశారని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట సుబ్బయ్యలు విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అక్రమంగా అనర్హులను ఓటర్లుగా చేర్చడాన్ని నిరసిస్తూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్), రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్ల నమోదులో అనర్హులను ఓటర్లుగా నమోదు చేయించారని ఆరోపించారు. బద్వేలు పరిధిలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయు లు, అధ్యాపకులు ఏ ఒక్కరూ ప్రావిడెంట్ ఫండ్ చెల్లించలేదని, బ్యాంకు ఖాతాల ద్వారా జీత భత్యాలు పొందడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్‌యాదవ్, యుటిఎఫ్, ఎస్టీయూ నాయకులు నరసింహారెడ్డి, పద్మనాభరావు, వీరదాసరి క్రిష్టఫర్, గోవిందు, తిరు పాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గుర్రయ్య, రామచంద్రయ్య, సుబ్బారావు, రమణయ్య పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అమలు చేయించుకోవాల్సిన బాధ్యత ప్రజలదే

బద్వేలు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలోకెల్లా మహోన్నతమైనదని, ఈ రాజ్యాంగ రూపకల్పనలో భాగస్వామ్య మైన స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వం ఆకాంక్షించిన మహనీయుడు డా॥ బి.ఆర్. అంబేద్కర్ అని యావత్ భారత దేశం గుండెల్లో నిలుపుకోవాల్సినటువంటి అవసరం ఉందని, ఈ రాజ్యాంగం నేటి రోజు ప్రాణం పోసుకొని భారత దేశ నిర్దే శాన్ని మార్చడానికి సమాయత్తమైన రోజు కావున ఇదే ఆశయంతో ఈ దేశ ప్రజలు రాజ్యాంగాన్ని అమలు చేయించు కొనుటలో స్వార్థ ప్రయోజనాలకు అలవాటు పడకుండా నిజాయితీగా వ్యవహ రించి రాజ్యాంగం అమలయ్యేందుకు తమ తమ భాగస్వామ్యాన్ని నిర్వర్తించాలని మహనీయులు ఆలోచించిన ఆకలి, అంటరాని తనం లేని సమాజ పరిడల విల్లుతుందన్నారు. కార్యక్రమంలో బీసి చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి.సి. రమణ, ప్రజా కవి ఇరుపోతు శ్రీనివాస్ వర్మ, సీపీఐ బద్వేలు రూరల్ కార్య దర్శి నాగదాసరి ఇమ్మానియేల్, దళిత నాయకులు మురళీ, గంగయ్య, ఉపాధ్యాయులు ఆనందరావు, ముత్యాల భాస్కర్, నాయకులు రమేష్‌యాదవ్, తిరుపాల్, చిట్టి రాయుడు పాల్గొన్నారు.

## అన్నమయ్య సంకీర్తనల అఖండ ఆలాపన నీరాజనం

ప్రొద్దుటూరు నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు అన్నమయ్య కళాపీఠం ఆధ్వర్యంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్య దర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సహకారంతో స్థానిక బొల్లవరంలోని ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో తిరుమల తిరుపతి గాయకులచే అన్నమయ్య సంకీర్తనల ఆరాధన ఆదివారం నిర్వహించారు ఈ ఆధ్యాత్మిక కార్య క్రమానికి స్థానిక ఎమ్మెల్యే రాజమౌళి శివప్రసాద్ రెడ్డి సందర్భించి అన్నమయ్య కీర్తనల ఆలాపనలను తిలకించారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని తన సంకీర్తనామృతంతో తాళ్లపాక అన్నమాచార్యులు పుల కింప చేశారన్నారు తల పాక అన్నమాచార్యుల నుండి జాలువారిన సంకీర్తనలను తిరుమల తిరుపతి గాయ కులు కోటా బాలాజీ లక్ష్మీ యశ్వంత్ కుమార్ గిరిజా రమణి శ్రీనివాసరాజు గాయకులచే ఆలపించారు నటరాజ మృదంగం పవన్ కుమార్ తబలా ఎంతగానో ప్రేక్షకులను అలరించాయి

## శనగ పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, నవంబరు 27, ప్రభాతవార్త:



ముద్దనూరు మండల వ్యవసాయాధి కారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తన సొంత గ్రామం మైలవరం మండలం కర్మలవారిపల్లె గ్రామంలో తన సొంత క్షేత్రంలో రబీ సాగు చేసిన శనగ పంటను తన తండ్రి మారెడ్డి రామకృష్ణారెడ్డితో కలిసి శనగ పంటను పరిశీలించి వ్యవసాయ పనుల్లో తన తండ్రికి చేదోడు, వాదోడుగా ఆయన ఒక అధికారిగా కాకుండా రైతు బిడ్డగా స్వయానా సాగు చేసిన శనగ పంటలో సస్యరక్షణ చర్యల్లో భాగంగా శనగ పంటపై మందు పిచికారి చేశారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లా డుతూ సాధారణ రైతు కుటుంబంలో పుట్టి చిన్నతనం నుంచి వ్యవ సాయం అంటే చాలా ఇష్టమని వ్యవసాయ పనులు కూడా చాలా ఆసక్తి మక్కు అన్నారు. హైస్కూలులో చదివే రోజుల్లో ఉదయాన్నే పొలానికి వెళ్లి తన తండ్రికి సహాయం చేసేవాడినన్నారు సెలవు రోజుల్లో తప్పకుండా తన సొంత క్షేత్రంలో సాగు చేసిన పంటను పర్యవేక్షించి తన తండ్రికి వ్యవసాయ పనుల్లో సాగంగా ఉంటానన్నారు. ఏ స్థాయిలో ఎక్కడ ఉన్నా కన్న ఊరును, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరిచి పోనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డీఈవో రాఘవరెడ్డిపై అసత్య ఆరోపణలు తగవు

కడప వైద్య విభాగం, నవంబరు 27, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలో డీఈవోగా పని చేస్తున్న రాఘవరెడ్డిపై అసత్య ఆరో పణ లు మానుకోవాలని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ డీఈవో రాఘవ రెడ్డిపై మైనార్టీ నాయకుడు ఖాదర్‌బాషా చేస్తున్న అసత్యపు ఆరోపణలు చేయడం మంచిది కాదని ఆయన మండి పడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారన్నారు. ఈయన ఇలాగే కొనసాగిస్తే అన్ని సంఘాల నాయకులు కలిసి అతనిపై ఆందోళన చేసేం దుకు సిద్ధమని హెచ్చరించారు. ఇలాగే కొనసాగిస్తే విద్యాశాఖకు చెడ్డ పేరు వస్తుందన్నారు. దయచేసి ఇతనిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న డీఈవో రాఘవరెడ్డిపై ఇలాంటి ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ లారెన్స్, చిన్న, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ గ్రంథాన్ని కాల్చడం దారుణం

కడప వైద్య విభాగం, నవంబరు 27, ప్రభాతవార్త:

కడప నగరం 48వ డివిజన్ కృపా కాలనీలో ఉన్న న్యూ నేటీవ్ కృపా ప్రార్థనా మందిరంలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టే పరిశుద్ధ బైబిల్ గ్రంథాన్ని కాల్చి న వారి మార్పు కోసం పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మలు భక్తులతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు మహేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా తాడిపత్రిలో 24వ తేదీన కొందరు మత పిచ్చి కలిగిన వ్యక్తులు ఆధ్యాత్మిక జీవితాన్ని జీవిస్తున్న క్రైస్తవులపై దాడి చేసి పరిశుద్ధ గ్రంథాన్ని కాల్చివేయడం బాధాకరమని అన్నారు. మన మందరం భారతీయులం గనుక అందరూ కలిసి కట్టుగా ఉంటూ కుల మత వర్గ బేధం లేకుండా ఆధ్యాత్మి కంగా బతికేదే మనిషి జీవితమని బైబిల్ అయినా, ఖురాన్ అయినా, భగవద్గీత అయినా మనిషిని దూషించరాదు, ద్వేషించరాదని, దైవ గ్రంథాలను కాల్చడం చట్ట రీత్యా నేరమని అలా చేసే వారు పశుప్రాయులని అలాంటి వారిని బాగు చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్ద పిలిప్, రోజా, లీలావతి, సుగుణమ్మ, పార్వతమ్మ, అనేక మంది భక్తులు కృపా కాలనీ చర్చిలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## వాహన పత్రాలు కలిగి వాహనాలు నడపండి

కడప వైద్య విభాగం, నవంబరు 27, ప్రభాతవార్త:



మన దగ్గర వాహనానికి సంబంధిం చిన అన్ని పత్రాలు ఉన్నట్లయితే ఎవరికి రోడ్డుపై భయపడాల్సిన పని ఉండదని శాంతి సేవా సొసైటీ సభ్యులు అయ్యారి రమేష్ బాబు (వ్యాపారవేత్త, బెంగళూరు), మడగలం మనోహర్ అన్నారు. మడలం దేవదాసు వర్ధంతి సందర్భంగా మహవీర్ సర్కిల్‌లోని వాహనదారు లకు పుష్పాలను అందించి వాహన పత్రాలు తప్పని సరిగా కలిగి ఉండాలని, వాహన పత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రూపాయల వస్తువుకు వంద రూపాయలు అన్నట్లు వాహన పత్రాలు, హెల్మెట్లు లేని కారణంగా అంతకు పదింతలు డబ్బు లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు, హెలెట్ కలిగి ప్రయాణించాలని తెలిపారు. కార్యక్రమంలో బాబు, లింగమయ్య, స్రవంతి, అమృత, పావనీ, నీలమ్మ పాల్గొన్నారు.

## ఆర్మీ సెలక్షన్స్‌లో డీఎం డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల విజయం

కమలాపురం, నవంబరు 27, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలో ఈ మధ్య కాలంలో స్థాపించిన డీఎం అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు అక్టోబరు నెలలో గుంటూరులో జరిగిన ఆర్మీ ర్యాలీ లో 12 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 8 మంది విద్యార్థులు ఆర్మీకి ఎంపికవడం విశేషం. ఇది మొట్టమొదటి బ్యాచ్ కావడం మరో విశేషం. డీఎం అకా డమీ ద్వారా శిక్షణ పొందిన మొట్టమొదటి బ్యాచ్‌లో ఏకంగా 8 మంది విద్యార్థులకు ఆర్మీకి సెలెక్ట్ కావడంతో డి.వీరశివారెడ్డి డైరెక్టర్, మహబూబ్‌బాషా డైరెక్టర్లు అకాడమీ కార్యాలయంలో సెలెక్ట్ అయ్యిన విద్యార్థులతో సంబరాలు చేసు కున్నారు. 2వ బ్యాచ్‌కు అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు తెలిపారు.

## పుత్తాకు జన నీరాజనాలు

### అట్టహాసంగా ఎస్సీ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

కమలాపురం, నవంబరు 27, ప్రభాతవార్త:



తెదేపా ఎస్సీ నియోజకవర్గ మండల కమిటీల ప్రమాణస్వీకార మహోత్సవం ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసిం హారెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా జరి గింది. పట్టణంలోని క్రాస్‌రోడ్డు నుంచి రైల్వేగేటు సమీపంలోని పార్టీ కార్యాల యం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి క్రాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు. క్రాస్‌రోడ్డు నుంచి జరిగిన ర్యాలీలో ప్రతిపక్ష పార్టీకి వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో పాల్గొని ఎన్నికల వేడిని తలపిం చారు. ర్యాలీకి భారీ సంఖ్యలో కార్యకర్తలు, టీడీపీ అభిమానులు పాల్గొనడంతో ఎన్నికల వేడి మొదలైందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

## విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఫాతిమా ఇయం స్కూల్ విద్యార్థి జిల్లా స్థాయికి ఎంపిక

బద్వేలు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త :

జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి ధనుష్ అండర్-14 విభాగంలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సిస్టర్ మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలలో అండర్-14 విభాగంలో ధనుష్ స్టేట్ క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని వివరిస్తూ విద్యార్థినిని పాఠశాల అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్, పీడీలు మోహన్, శ్రీనివాస్, సి.హెచ్.హైదర్

## పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకే సదస్సు

కడప ఎడ్యుకేషన్, నవంబరు 27, ప్రభాతవార్త:

కడపలోని ఎన్‌జీవో భవనంలో డిపార్ట్‌మెంటల్ పరీక్షల అవగాహన సదస్సు ను ఏపీటీఎఫ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి సీవీ ప్రసాద్ మాట్లాడుతూ జీవో పరీక్ష ఉత్తీర్ణత కావాలంటే విద్యా సంబంధ నియమాలు, సీసీఏ రూల్స్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌పట్ల పట్టు సాధించాలని తెలిపారు. ఈఓ పరీక్ష ఉత్తీర్ణత కోసం పెన్షన్ కోడ్, రాజ్యాంగం, ట్రెజరీ కోడ్‌పై వచ్చే ప్రశ్నావళిని ఏపీటీఎఫ్ బుక్‌లెట్ల ద్వారా పరిశీలించాలని కోరారు. సదస్సులో రూల్స్ పట్ల అవగాహన పొందుతారని తెలిపారు. అను మానాలను ఎప్పటి కప్పు డు నివృత్తి చేస్తామన్నారు. అన్నమయ్య జిల్లా ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంగలరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సర్వీస్ రూల్స్‌పట్ల అవగాహన పెంచు కోవడం కోసమే సదస్సులు ఉపయోగపడతాయన్నారు. నల్లబల్లపై విశ్లేషణ ఉత్తీ ర్ణతకు సోపానం అని తెలిపారు. మోడల్ పేపర్లు కూడా పరిశీలిం చాలని కోరా రు. అసోసియేట్ అధ్యక్షులు ఈశ్వరచంద్ర మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ తెలుసు కుంటే సమస్యల పరిష్కారం సులభం అవుతుందన్నారు. డిపార్ట్ మెంటల్ పరీక్ష లు 70శాతం సక్సెస్ రేట్‌తో మెటీరియల్ తయారు చేశామన్నారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, ఉమాకాంత్, రామ చంద్రయ్య, పద్మజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల్లో వెలుగు నింపిన ఏపీఎం

తంబళ్లపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఐకేపీ మహిళా సంఘాల్లో వెలుగు నింపిన ఏపీఎం మురళీ కార్యసాధకుడని ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్ కొనియాడారు. తం బళ్ల పల్లె ఏపీఎంగా పని చేస్తున్న మురళీ బదిలీపై బి.కొత్తకోటకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం ఐకేపీ కార్యా లయం లో ఆయనకు ఐకేపీ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సన్మానించి సత్కా రిం చారు. తంబళ్లపల్లె మండలంలో మహిళా సంఘాల అభివృద్ధితో పాటు తంబళ్ల పల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడంలో ఆయనకు ఆయనే సాటి అని పొగడ్తలతో ముంచెత్తారు. సన్మాన కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారా యణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, మండల వైస్ ప్రెసిడెంట్లు కరీం, కోటిరెడ్డి, ఎంపీటీసీ సరోజమ్మ, సర్పంచ్‌లు శ్రీనివాసులు, చిట్టిరెడ్డి, మౌలాలి, బాబురెడ్డి, చెన్నరాయుడు, సీసీలు రమణ, సుబ్బరాయశెట్టి, భవాని శంకర్, శ్రీనివాసులు మండలంలోని సంఘ మిత్రలు, మండల సమైక్య సభ్యులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## కోటకొండకు శుద్ధి నీరు ఎమ్మెల్యే పుణ్యమే

తంబళ్లపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోటకొండకు పరిశుద్ధమైన నీరు (వాటర్ ప్లాంట్) ఏర్పాటుకు గడప గడపలో ఇచ్చిన హామీ నెరవేర్చారు. ఆదివారం కోటకొండ, కృష్ణా పురం గ్రామాల్లో వాటర్‌ప్లాంట్ ద్వారా శుద్ధజలం పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ తాళ్ల అరుణ చంద్రశేఖర్, ఎంపీటీసీ, కవిత పద్మనాభరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొక్కంటి భాస్కర్, వాటర్‌షెడ్ ఛైర్మన్ ఎస్.మల్లికార్జున, వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రాసూరి మల్లికార్జున ప్రారంభించారు. గతంలో తాగు నీరే సక్రమంగా ఉండేది కాదు. మహిళలు మాట్లాడుతూ మా అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈనెల 30న మదనపల్లెలో జరిగే ముఖ్యమంత్రి జగనన్న సభకు స్వచ్ఛందంగా తరలివస్తామని హర్షధ్వానాల మధ్య తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి గాయత్రి, ఉత్తన్న, పూజారి శ్రీనివాసులు, ఆనందమ్మ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్లీడర్‌కు సన్మానం

కడప ఏడురోడ్లు, నవంబరు 27, ప్రభాతవార్త:



కడప కోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్న ప్రభుత్వ ప్లీడర్‌గా పదోన్నతి పొం దిన పి.శివశంకర్‌రెడ్డిని అతని పదో తర గతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆది వారం సన్మానించారు. కడప ఫకీరుపల్లెలోని లాయర్ స్వగృహంలో పూర్వ మిత్రులు దుశ్శాలువాతో, పూలమాలలతో అతనిని సత్కరించారు. అనంతరం నీలిశ్రీనివాసరావు, హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయ సహాయం చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని అభిల షించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రెడ్డిభాస్కర్, నిత్య, రవి, రమణ, మురళీ మోహన్‌రెడ్డి, పెంచలయ్య, బాబు, హరి, లింగమయ్య, ఖాదర్, చంద్రశేఖర్, ఇస్మాయిల్, బాల మురళీకృష్ణ, శ్రీనివాసులు, గౌస్, బాలకృష్ణ, కృష్ణారెడ్డి, మల్లయ్య, నాగభూషణం, శేఖర్ పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కడప ఏడురోడ్లు, నవంబరు 27, ప్రభాతవార్త:



దేశంలో ముస్లింమైనార్టీలు అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్య మని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆరీఫ్ అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో మతతత్వం రాజకీయపార్టీ బీజేపీ ప్రజల్లో విభే దాలు సృష్టించి రెండుసార్లు అధికారంలోకి వచ్చి దేశాన్ని అమ్మే స్థాయికి దిగజారిం దన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం నేడు ఆపదలో ఉందన్నారు. దేశాన్ని బీజేపీ కబంధ హస్తాల నుంచి కాపా డాలంటే ప్రజలు కాంగ్రెస్ వైపునకు మరలా లని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు అన్ని రాష్ట్రాల్లో ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లో తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని 2024లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

## తవ్వారు.. వదిలేశారు

కడప ఏడురోడ్లు, నవంబరు 27, ప్రభాతవార్త:



స్థానిక 36వ డివిజన్ పరిధి లోని కట్టకింద హరిజనవాడ వీధి, ఆంజనేయ స్వామి దేవాల యానికి ఆనుకొని ఉన్న డోరు నెంబరు 9/258 గల్లీలో కాలు వ నిర్మిస్తామని కార్పొరేషన్ అధి కారులు వారం ముందు వచ్చి 2 అడుగులు వెడ ల్పు, 3 అడుగుల లోతుతో గుంత తవ్వారు. ఇందులో భాగంగా ఇంటి ముం దున్న మెటికలు, కూర్చునే అరుగులు పగల గొట్టారు. తవ్విన మట్టి ఇళ్ల ముందు కుప్పలుగా వేయడంతో గల్లీలో తిరిగేందుకు ఇబ్బంది ఏర్పడింది. కాలువ గుంతలో పిల్లలు, వృద్ధులు పడి ప్రమాదం కొని తెచ్చుకునే పరిస్థితి కల్పించారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకొని కుప్పలు తొలగించి వెంటనే మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## భూములన్నీ వైసీపీ నాయకులే దోచుకున్నారు

కమలాపురం, నవంబరు 27, ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పా టైన మూడున్న సంవత్సరాలలో దళితు నికి సెంటు అయినా ఇవ్వలేదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఉన్న భూములన్నీ వైసీపీ నాయకుల దోపిడీకే సరిపోలేదని వారు దళితులకు ఏమిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దళితులకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందిం చారని జగన్ మాయమాటలతో ఎస్సీల ఓట్లు దండుకొని వారిని పూర్తిగా వంచిం చారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఎస్సీలకు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీలు అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించారని నేడు జగన్ వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.

## 3వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కరించటమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు స్థానిక 13 వార్డు కౌన్సి లర్ ఇర్ఫాన్ భాష ఆధ్వర్యంలో ఆది వారం నిర్వహించిన గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగ వార్డు ప్రజలతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల సమస్యలపై ఆయన ఆరా తీశారు గత ప్రభుత్వంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఏమి వరగబెట్టింది లేదని విమర్శించారు. పేద వృద్ధుడు తనకు ఆరోగ్యం సరిగా లేదని నేను హాస్పిటల్ కి వెళ్లాలంటే తన వద్ద డబ్బులు లేవని మీరు ఏమైనా నాకు సహాయం చేస్తే నేను హాస్పిటల్‌కు వెళ్తానని నా వైద్యం ఖర్చులకు మీ వంతు సహాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే రాచమల్లు ఆ వృద్ధు డు కోరగా మానవత్వంతో ఆయన ఆ వృద్ధునికి పదివేల రూపాయలు ఆర్థిక సహా యాన్ని అందజేసి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలన్నారు ఈ కార్య క్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ సీని యర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, , స్థానిక వైసిపి నాయకులు నన్నేసాహెబ్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, కౌన్సిలర్లు షేక్ జిలాని, సత్యం, షేక్ కమల్ బాషా వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలిక చికిత్సకు రూ.లక్ష ఆర్థికసాయం

ప్రొద్దుటూరు నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 21వ వార్డుకు చెందిన ముస్లిం మైనారిటీ బాలిక ముక్సాన్ కాలు ఆపరేషన్ కై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి మరో సారి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఆదివారం మధ్యాహ్నం స్థానిక శ్రీ సాయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ముక్సాన్‌ను కలిసి నేరుగా ప్రముఖ వైద్యులు నిరంజన్ రెడ్డికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా కాలు ఆపరేషన్కు నగదు సహాయం చేసిన ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డిని పలువురు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్ కమల్ భాష పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ప్రోత్సాహం

ప్రొద్దుటూరు నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు రెడ్డి సేవా సంఘం 21వ వార్షికోత్సవ సందర్భంగా కుల మతాలకు అతీతంగా పేద విద్యార్థులకు 75 మందికి ఐదు లక్షలకు పైగా ఆర్థిక ప్రోత్సాహం అందించారు ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక రెడ్ల కళ్యాణ మండపంలో డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వైవి రామన్ మునిరెడ్డి రిటైర్డ్ చారిత్ర కోపన్యాసకులు డి.రామారెడ్డి రాష్ట్ర వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోరెడ్డి నరసింహారెడ్డి శివాలయం మాజీ చైర్మన్ శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రముఖ కాంట్రాక్టర్ కుడుముల ప్రభాకర్ రెడ్డి ఉప విద్యాధికారి జి రాజగోపాల్ రెడ్డి విశ్రాం త ప్రధానోపాధ్యాయులు వై చెన్నారెడ్డి విశ్రాంత ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎల్వి రమణారెడ్డిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చిన ఆదాయంలో సగ భాగం పేద విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని నిర్ణయిం చామన్నారు అందులో భాగంగా ఆదివారం 11 మంది ఎంబీబీఎస్ చదివే విద్యార్థు లకు 13000 బీటెక్ చదివే 48 మంది విద్యార్థులకు 7000 చొప్పున డిగ్రీ అభ్యసి స్తున్న 16 మంది విద్యార్థులకు 6000 చొప్పున ఆర్థిక సహాయం అందించామన్నారు కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొండల సూర్యనారాయణరెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంట్ సర్చ్ పోటీలు

కడప నవంబర్ 27, ప్రభాతవార్త

దివ్యాంగ విద్యార్థులకు ఈనెల 29, 30వ తేదీల్లో హెలెన్ కెల్లర్ బధిరుల ఉన్నతపాఠశాల, పునరావాస కేంద్రంలో విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంటట్ సర్చ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు హెలెన్‌కెల్లర్ కరస్పాండెంట్‌దౌలత్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి డిగ్రీ చదివే విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. 29వ తేదీన ఉదయం 9.30గంటలకు చెవిటి, మూగ విద్యార్థులకు చిత్రలేఖన పోటీ హెలెన్ కెల్లర్స్ బధిరుల పాఠశాలలో, అదే రోజు ఉదయం 11గంటలకు ప్రభుత్వ అంధుల పాఠశాల, శంకరాపురంలో అంధ విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీ నిర్వహిస్తారని తెలిపారు. 30వతేదీ శారీక, మానసిక ది వ్యాంగ విద్యారుథులకు ప్రభుత బాలికల జూనియర్‌కళాశాలలో వ్యాసరచన పోటీలు ఉంటుందని తెలిపారు. అంశం ఆరోగ్య పరిరక్షనకు పరిసరాల పరి శుభ్రత, మానసిక దివ్యాంగ విద్యార్థులకు జానపద నృత్యపోటీలు ఉంటాయని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే వారు తమ వెంట సరార్క్ డాక్టర్‌సర్టిఫికెట్, తాము చదువుతున్న పాఠశాల లేక కళాశాల ప్రధానపాధ్యాయుడు లేక ప్రిన్సి పల్ జారీ చేసిన స్టడీ సర్టిఫికెట్ తీసుకుని రావలెనని పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు డిసెంబర్ 3న జరగబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో బహుమతులు, సర్టిఫికెట్‌లు ప్రదానం చేస్తారని తెలిపారు.

## ప్రొద్దుటూరులో ప్రజాస్వామ్య హక్కులు ఖూనీ

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులో ప్రజాస్వామ్య హక్కులు ఖూనీ అవుతున్నాయని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.చలపతిరావు అన్నారు. ప్రొద్దుటూరులోని వాజ్‌పేయి నగర్‌లో దాదాపు 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న మాల, మాదిగ, బలహీన వర్గాలు నివసిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే కనీసం ఒక రోజు ముందన్నా వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పోలీసు బలగాలతో మహిళలను, పిల్లలని దయ చూపకుండా ఇంట్లో నుంచి బయటకు లాగి జేసీబీలతో ఇళ్లను కూల్చడం చాలా దారుణ మన్నా రు. వారి సామాన్లు, బోకులు రోడ్డుపై పెట్టుకొని దుర్భరమైన బాధతో మదన పడుతున్నారన్నారు. గృహాలు నిర్మించి ఖాళీ చేయాలన్న ఎమ్మెల్యే మాట తప్పడం దారుణమన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో దోపిడి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 27, ప్రభాతవార్త:



పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 వసూ లు చేయాల్సి ఉండగా జిల్లాలో కార్పొ రేట్, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠ శాలలు సైతం అధికంగా వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖాధికారి దేవ రాజుకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు తెలిపారు. కడప నగరంలోని బాలాజీనగర్ లో ఉన్న పీడీఎస్‌యూ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో కడప నగరంతో పాటు ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, మైదుకూరు, కమలాపురం ప్రాంతా ల్లో పాఠశాల విద్యాశాఖ నిబంధనల ప్రకారం పదో తరగతి పరీక్ష ఫీజు విద్యా ర్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుంచి రూ.125 వసూలు చేయాల్సి ఉండగా రూ.1000 నుంచి రూ.1500 వరకు ఇష్టానుసారంగా దోపిడీకి గురి చేస్తున్నా రని, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు ప్రకారమే వసూలు చేసేట్లు విద్యాశాఖాధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు మల్లికార్జున, సంతోష్, గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

## రాందేవ్ బాబా వ్యాఖ్యలకు నిరసన

కడప ఏడురోడ్లు, నవంబరు 27, ప్రభాతవార్త:

యోగా గురువు బాబా రాందేవ్ యోగా పేరుతో వ్యాపారం చేసుకుంటూ కార్పొరేట్ దోపిడీకి పాల్పడుతూ పైకి మాత్రం వ్యాపారాన్ని పెంచడానికి యోగా పేరుతో ఆసనాల పేరుతో అర్ధనగ్న దుస్తులు వేసుకొని సన్యాసి అవతారమెత్తిన రాందేవ్ బాబా మహిళలపై అసభ్యకరంగా మాట్లాడితే నాలుక కోస్తామని రాష్ట్ర మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు బషీరున్నీషా హెచ్చరించారు. బాబా రాందేవ్ నిర్భయ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రామ్‌దేవ్‌బాబా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

